గతంలో ఒక గ్రామ పంచాయతీ గాని, ఒక వార్డు గాని, ఒక మండలం గాని, ఒక జిల్లా పరిషత్తు గాని ఏర్పాటు చేసినా లేదా కొత్తగా మున్సిపాలిటీ ఏర్పాటు చేసినా లేదా మున్సిపాలిటీల్లో వార్డుల సంఖ్య తగ్గించడమో, పెంచడమో చేసినా Executive Order ద్వారా చేసేవారు. దానిని మేము పూర్తిగా మార్చి, గౌరవ సభ్యులకు పూర్తిగా మాట్లాడే అవకాశం ఉండాలి. వారి వారి నియోజకవర్గాలలో ఏ మార్పులు వస్తున్నాయో వారికి తెలియాలి, ప్రజలకు కూడా తద్వారా తెలియాలనే ఉద్దేశంతో చట్ట సభలోనే ఈ క్రియ జరగాలని మేము నిర్ణయం తీసుకున్నాం. This is a rarest example in the whole country. ఇక్కడ ఏ ప్రభుత్వం ఈ దేశంలో చేయలేదు. మేము చేశాము. ఒక గ్రామ పంచాయతీ ఏర్పడాలన్నా ఖచ్చితంగా శాసనసభ చేయవలసిందే. ఒక మున్సిపల్ వార్డు అదనంగా పెరగాలన్నా, ఒక కొత్త మున్సిపాలిటీ ఏర్పడాలన్నా ఖచ్చితంగా శాసనసభలో చర్చ జరిగి, బిల్లు పాస్ కావలసిందే. ఇది చాలా ఆరోగ్యవంతమైన విధానం. అందరికీ తెలిసే విధంగా, పారదర్శకంగా జరుగుతుంది.

అదేవిధంగా మనకు చట్ట రూపంలో వచ్చినప్పుడు అనవసరంగా చీటికి మాటికి వచ్చే స్టేల ద్వారా కూడా కొన్ని ఇబ్బందులు వస్తూ ఉంటాయి. కానీ ఎక్కువగా మనం తప్పించుకునే ఆస్కారం ఉంటుంది. కోర్టులో కేసులు వేశారు. ప్రగతి నిరోధక శక్తులు అన్నీ అడ్డుకుంటున్నట్లుగానే దీన్ని కూడా అడ్డుకునే ప్రయత్నం చేశారు. కోర్టులో మేము స్పష్టంగా చెప్పాము. చట్ట రూపంలో శాసనసభ ఈ సంస్థలను తెచ్చింది కాబట్టి దీనిని అడ్డుకోవడం లేదని చెబితే కోర్టు ప్రభుత్వ మాటను మన్నించింది. మున్సిపాలిటీల పక్కనే లేఅవుట్‌లు విపరీతంగా వుట్టుకొస్తూ ఉంటాయి. హైదరాబాద్ నగర శివార్లలో ఏ విధంగా లేఅవుట్‌లు వుట్టుకొచ్చాయో మనకు తెలుసు. ల్యాండ్ మాఫియాలు విజృంభించి ఏ విధమైనటువంటి దుష్టకార్యకలాపాలకు పాల్పడిందో మనకు తెలుసు. అందువల్ల ఆ బాధలన్నీ పోవాలని, అభివృద్ధి ఒక క్రమ పద్ధతిలో జరగాలని ఈ కొత్త మున్సిపల్ చట్టం తీసుకొచ్చాము. రేపు నేను మరింత వివరంగా తమరి ద్వారా సభకు తెలియజేస్తాను.

ఇక్కడ ఒక మాట చెప్పవలసిన బాధ్యత నా మీద ఉంది. అనేక గ్రామాలను మున్సిపాలిటీలలో చేర్చడం జరిగింది. అనేక మున్సిపాలిటీలను కార్పొరేషన్‌లుగా మార్చడం జరిగింది. గౌరవ శాసనసభ్యుల సూచన మేరకు గతంలో ఉన్న

7 కార్పొరేషన్‌లను కొత్త చట్టంలో ఇంకో 6 కార్పొరేషన్‌లు అదనంగా పెంచుతున్నాము. మొత్తం 13 కార్పొరేషన్‌లు ఈ రాష్ట్రంలో రాబోతున్నాయి. అందువల్ల ఈ కొత్తగా చేర్చిన గ్రామాలు విస్తరించబడిన మున్సిపాలిటీలలో చేరడం వలన జనాభా పెరిగింది. కాబట్టి ఓటర్స్ కూడా పెరిగారు. అందుకని వార్డులను కూడా పెంచవలసి వచ్చింది. ఆరోజు శాసనసభ కొలువు తీరి లేదు. ఇప్పుడే మిత్రులు అక్బరుద్దీన్ ఓవైసి గారు చెప్పినట్లు, the State is reeling under Election Codes for the last 7-8 months. I think with the conduct of Municipal Elections, we will be concluding all the Election Codes and this State will be free from Election Codes in another 20 to 25 days and the Government will be free to administer. There will be no problem. In the next 4½ years, we will be able to fully concentrate on administration and development matters alone. అందువల్ల శాసనసభ కొలువు తీరి లేనప్పుడు ఈ ఆర్డినెన్స్ జారీ చేయవలసి వచ్చింది. ఎందుకంటే, పురపాలక ఎన్నికలు జరపాలని ప్రభుత్వం సంకల్పించింది కాబట్టి, అది కూడా నిర్ణీత తేదీలోపల జరపాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నందున మేము జరుపుతూ ఉన్నాం. నిర్ణీత సమయంలోగా ఎన్నికలు జరిపే ప్రయత్నం చేస్తున్నాము. వార్డుల యొక్క రిజర్వేషన్‌లు ఖరారు కావాలంటే వార్డుల సంఖ్య నిర్ధారణ జరగాలి. శాసనసభ కొలువు తీరి లేదు కాబట్టి జిల్లా కలెక్టర్లకు చెప్పి, పంచాయతీరాజ్ ఎన్నికలలో అవలంబించిన విధానాన్నే పాటించి రిజర్వేషన్‌లు చేపట్టే వెసులుబాటు కలిగించడం కోసం ఈ ఆర్డినెన్స్ జారీ చేయడం జరిగింది.

శాసనసభలో మనం సమావేశమయ్యాం కాబట్టి కచ్చితంగా 6 నెలల్లో బిల్లు కావలసిన అవసరం ఉన్నందున దీనిని తీసుకురావడం జరిగింది. ఈ ఆర్డినెన్స్ ఇప్పటికే అమలు చేయడం జరిగింది. వార్డుల విభజన కూడా జరిగిపోయింది. దాని రిజర్వేషన్‌లు కూడా ఖరారు చేశారు. We are in the process of conducting the Municipal elections now. I request the Hon'ble Members to kindly pass the Bill.

جناب اکبر الدین اویسی (Janab Akbaruddin Owaisi): محترم اسپیکر صاحب! بلدیات کے تعلق سے جو بل پیش کیا گیا ہے، میں مجلس اتحاد المسلمین کی جانب سے اس بل کی تائید کرتا ہوں اور یہ امید کرتا ہوں کہ بلدیات کے حالات بہتر ہوں گے، کیونکہ یہ ایک حقیقت ہے کہ موجودہ بیٹھی ہوئی بلدیات میں وہ معاشی مشکلات سے گزر رہے ہیں۔ ترقیاتی سرگرمیوں کو جاری رکھنے کے لئے پیسہ نہیں ہے اور جو خالی جائیدادیں ہیں ان کو پُر کرنے کے لئے بھی آج پیسے نہیں ہیں۔ میں یہ کہوں گا کہ ترقیاتی سرگرمیاں بہت ہی سست رفتاری کے ساتھ جاری ہیں۔ اگر میں چھوٹی سی مثال دوں تو پرانے شہر میں سڑکوں کی توسیع کے کام 1970ء سے ہو رہے ہیں لیکن آج تک بھی تکمیل نہیں ہوئے۔ اور جب ہم مطالبہ کرتے ہیں تو یہی بات ہم سے کہی جاتی ہے کہ صاحب! پیسہ نہیں ہے، پیسہ آنے کے بعد کام کریں گے۔ ایسی ہی اور بھی کئی سرگرمیاں ہیں جو رکی ہوئی ہیں۔ میں امید کرتا ہوں کہ حکومت ان بلدیات کو زیادہ سے زیادہ پیسہ دے گی تاکہ ترقیاتی سرگرمیاں تیزی سے جاری ہوں اور جو خالی جائیدادیں ہیں، ان کو بھی پُر کیا جاسکے اور نئے لوگوں کو روزگار کے مواقع فراہم ہو سکیں۔ تو میں اپنی پارٹی کی جانب سے اس بل کی تائید کرتا ہوں اور حکومت سے یہ درخواست کرتے ہوئے اپنی تقریر کو ختم کروں گا کہ جو باتیں ہم نے اپنی پارٹی کی جانب سے کی ہیں، ان پر حکومت ضرور توجہ دے گی اور یہ کوشش کرے گی کہ بلدیات کی تشکیل ہی نہیں، بلکہ بلدیات، ترقیاتی سرگرمیوں کو تیزی سے جاری رکھیں، عوام کی امیدوں کو پورا کریں اور عوام کے توقعات پر پورا اتریں۔

11.50 ఉ. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క:-** అధ్యక్షా! నగర పాలక సంస్థలకు, మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించి, ప్రజలకు మంచి పరిపాలన అందించడంతోబాటు, వాటిలో ఉన్న ఇబ్బందులను అధిగమించడం కోసం ప్రవేశ పెట్టినటువంటి ఈ బిల్లును మేము కూడా సమర్థిస్తూ, మద్దతు తెలుపుతున్నాము. కానీ, మీ ద్వారా సభా నాయకుల గారి దృష్టికి తీసుకురాదలచుకున్న విషయం ఏమిటంటే, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల ద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందించడం కోసం ఏర్పాటు చేసుకున్న యాక్ట్ అది. కానీ, దురదృష్టం ఏమిటంటే ఎవరు ఏ పార్టీ నుంచి గెలుపొందినా, వారందరిని కలుపుకునే కార్యక్రమం జరుగుతుంది కాబట్టి, అటువంటి ప్రమాదకర పరిస్థితులు...(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

(అంతరాయం)

MR. SPEAKER:- Mr. Bhatti garu, please confine to the subject, don't deviate. I am allowing you to speak only on the subject. Kindly don't deviate.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా! నేను సబ్జెక్ట్ డీవియేట్ కావడం లేదు. నేను మీ ద్వారా సభా నాయకుల వారి దృష్టికి తీసుకువస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలి తప్ప...

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మల్లు భట్టి విక్రమార్క వారి ఆక్రోశాన్ని చెబుతున్నారు. ఇబ్బంది ఏమీ లేదు. తెలంగాణ రాష్ట్రం కచ్చితంగా రోల్ మోడల్‌గానే ఉంటుందనడానికి ఎటువంటి అనుమానం అవసరం లేదు. రాజ్యాంగంలో కొన్ని నిబంధనలు ఉన్నవి. ఆ నిబంధనలకు అనుగుణంగానే కొన్ని వ్యవహారాలు జరుగుతాయి. గౌరవ సభ్యులు మల్లు భట్టి విక్రమార్కగారు కాంగ్రెస్ పార్టీ సభ్యులు టీఆర్ఎస్ పార్టీలో విలీనం అయిన దాని గురించి మాట్లాడుతున్నారు. వారికి వారే జవాబు చెప్పుకోవాలి. రాజ్యాంగ నిబంధనలకు లోబడి భారత రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర సమితిలో విలీనమయ్యారు. ఈ విషయం ప్రజలకు కూడా తెలియాలి. వాస్తవానికి తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చిన తరువాత కొంత మంది శాసన సభ్యులు పార్టీలో చేరుతామని వచ్చినా మేము చేర్చుకోలేదు. No member has joined in our party. I am making it very categorical today that we didn't join anybody. మేము వారికి స్పష్టంగా చెప్పినాము. మేము 3/4వ వంతు మెజార్టీతో గెలిచామని చెప్పడం జరిగింది. ఇద్దరు ఇండిపెండెంట్ శాసన సభ్యులు వచ్చి చేరారు. 3/4 వంతు కన్నా ఎక్కువ మెజార్టీ మాకు అవసరం లేదు అని చెప్పాము. When it comes to the question of a split as required by the Constitution of India, what is that I can do? ఈ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులు ఇదే వద్ధతిలో విలీనమైన సందర్భంలో రాజ్యసభ ఛైర్మన్ విలీన నిర్ణయం వెల్లడించారు. వారు గౌరవ ప్రధానమంత్రిని కూడా కలిశారు. గోవా రాష్ట్రంలో కూడా ఈ మధ్యనే కాంగ్రెస్ పార్టీ సభ్యులు బిజెపి పార్టీలో విలీనమయ్యారు. దేశ వ్యాప్తంగా మీ పార్టీ మీద ఆకర్షణ తక్కువైపోయి వారు మిమ్ములను వదిలిపెట్టి బయటికిపోతే మమ్ములను ఎందుకు నిందిస్తున్నారు? మీకు మీరు కంట్రోల్ చేసుకోవాలి తప్ప ఇతరుల మీద పడి ఏడ్వడం సరైన పద్ధతి కాదు. మీకు ఆకర్షణ ఉంటే, మీకు నాయకత్వ పటిమ ఉంటే మిమ్ములను ఎందుకు విడిచిపెడతారు? పెద్ద కైం జరిగినట్లు, రాజ్యాంగ వ్యతిరేకత జరిగినట్లు Though, it is *sub judice*, మాటిమాటికి వారు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు కావున అది నా బాధ్యత. కోర్టులకు వెళ్లింది కూడా వారే, వేరే వాళ్లు వెళ్లలేదు. The matter is *sub judice*. మిత్రులు మాట్లాడదలుచుకుంటే సభా నిబంధనలకు లోబడి మున్సిపల్ బిల్లు మీద వారు చెప్పదలుచుకున్నది చెప్పవచ్చు. ప్రతిదానికి భయంకరమైన తప్పు జరిగినట్లు, రాష్ట్రంలో అన్యాయం జరిగిపోయినట్లు – మీకు అన్యాయం జరిగిన మాట వాస్తవమే. మీ సభ్యులే మీ పార్టీని Desert చేస్తే దానికి మేము ఏం చేయాలి. భారత దేశంలో ఏ పార్టీ వారైనా 2/3వ వంతు split అయివస్తే విలీనం చేసుకోరా? దాని ప్రకారమే తమరు అదేశాలిచ్చారు. బులెటిన్ జారీ చేశారు. దానికి మా మీద పడి ఏడ్వడం ఎందుకు?

శ్రీ టి.రాజాసింగ్:- అధ్యక్షా, మున్సిపల్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. దానిపై చర్చించేందుకు ఒక రోజు సమయం కేటాయించాలని నేను మా పార్టీ తరఫున కోరుతున్నాను. పంచాయతీరాజ్ బిల్లులో తప్పు ఉండవచ్చని కొన్ని డివిజన్‌లో కోర్టు నుంచి స్టే తీసుకువచ్చారు. అందుకోసం ఈ బిల్లు గురించి కొంత సమయం కేటాయించి చర్చ జరపాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుద్దిన్ ఓవైసి గారు

بلدیہ میں پیسوں کی جو کمی ہے، اس کے بارے میں اکبر الدین اویسی صاحب نے ذکر کیا۔ یہ بات ضرور کسی حد تک صحیح ہے۔ اب تک مرکزی حکومت کی جانب سے جو پیسے آتے تھے وہ پچھلے سال میں ایک یا دو مرتبہ دیے جاتے تھے۔ اب ہم نے ایک فیصلہ کیا ہے۔ میں آپ کو ایک اچھی خوش خبری سناتا ہوں۔ وہ یہ ہے: پنچایت راج کا نظام ہو یا ہماری بلدیہ کے 142 bodies ہوں، ان کے تعلق سے

14వ ఫైనాన్స్ కమీషన్ కు ద్వారా మనకు రాష్ట్రానికి 1,037 కోట్ల రూపాయలు వస్తున్నాయి, అందులో మన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, మరియు

SRI K. CHANDRASHEKAR RAO (CHIEF MINISTER):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) (Amendment) Bill, 2019.

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) (Amendment) Bill, 2019.

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER:- Now, I request the Chief Minister to move the motion for taking into consideration the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) (Amendment) Bill, 2019.

SRI K. CHANDRASHEKAR RAO:- Sir, I beg to move:

"That the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) (Amendment) Bill, 2019 be taken into consideration.

MR. SPEAKER:- Motion moved. Now, I request the Chief Minister to explain the aims, objects and salient features of the Bill.

శ్రీ కె. చంద్రశేఖర రావుః- అధ్యక్షా, రాష్ట్రంలో చిన్న, సన్నకారు రైతులు కావచ్చు. వివిధ వృత్తివనుల వాళ్లు కావచ్చు. వాళ్లకి నేషనలైజ్డ్ బ్యాంక్స్ ద్వారా, ఇతర సహకార రుణ వరుపతి సంస్థల ద్వారా 42 శాతం వరకే రుణాలు అందించే ప్రాసెస్ ఇప్పుడు కంటిన్యూ అవుతోంది. అంతకు మించిన అవకాశాల గురించి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ దాని కోసం ప్రజలు వెయిట్ చేయరు కాబట్టి అనేక మంది వడ్డీ వ్యాపారుల దగ్గర ప్రైవేటుగా ఎక్కువ శాతం అప్పులు తీసుకుంటుంటారు. పంటలు వేసే సమయంలో కావచ్చు, చిన్న చిన్న వృత్తి వ్యాపారాలు ప్రారంభించే సమయంలో కావచ్చు, వీళ్ల నుంచి వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలు వసూలు చేసి పీడించే పరిస్థితులుంటాయి. దాని గురించి కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చట్టం చేస్తూ, ప్రతి రాష్ట్రంలో ఒక రుణ విమోచన కమిషన్ ఉండాలని చెప్పారు. మన దగ్గర కూడా ఆ కమిషన్‌ను ఏర్పాటు చేసే ప్రయత్నం జరిగింది. దానికి రిటైర్డ్ హైకోర్టు జడ్జి ఛైర్మన్‌గా ఉండాలనే నిబంధన పెట్టారు. దాన్ని సవరించే ఆస్కారం మనకు ఉంది. ఎందుకంటే గ్రామీణ ప్రాంత వాతావరణం గురించి, చిన్న, సన్నకారు రైతుల గురించి అవగాహన ఉన్న ఎవరైనా సరే, ఒక వ్యవసాయ రంగ నిపుణుడు లేదా వ్యవసాయంలో బాగా తలపండిన సీనియర్ మోస్ట్ రైతు ఛైర్మన్‌గా ఉన్నట్లయితే ఆ రైతుల బాధలు ఎక్కువగా అర్థం చేసుకోగలుగుతారు, ఆ రుణాల గురించి ఎక్కువ అవగాహన కలిగి ఉంటారు, న్యాయం జరుగుతుందనే ఆలోచనతో చిన్న సవరణ మేము తేవడం జరిగింది. చట్టం as it is గానే ఉంటుంది, it is a progressive step. పీడించే వడ్డీ వ్యాపారుల నుంచి చిన్న, సన్నకారు రైతులను, వృత్తి వనుల వారిని కాపాడాలనే సదుద్దేశ్యంతో తెచ్చిన సవరణ ఇది. చిన్న సవరణ ఏమిటంటే, రిటైర్డ్ జడ్జి కంటే వ్యవసాయ రంగ నిపుణుడు కానీ, గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన సీనియర్ రైతు కానీ ఈ కమిషన్‌కి ఛైర్మన్‌గా ఉంటే బాగుంటుందని ఆలోచించి, వ్యవసాయ రంగ నిపుణుల సూచన మేరకే ఈ చట్టాన్ని సవరిస్తూ ఇదివరకు మేము ఆర్డినెన్స్ జారీ చేయడం జరిగింది. కాబట్టి ఈ బిల్లును పాస్ చేయించవలసిందిగా తమరిని విజ్ఞప్తి చేస్తున్నాను.

جناب اکبر الدین اویسی (Janab Akbaruddin Owaisi): محترم اسپیکر صاحب! ابھی محترم سی ایم صاحب کی جانب سے جو بل پیش کیا گیا ہے، میں اس کے لئے حکومت کو مبارکباد دوں گا۔ آپ نے کسانوں کو پیسے دینے کا جو اعلان کیا اور دے رہے ہیں، میں کہوں گا کہ یہ ایک مثالی اقدام ہے جو کسی بھی ریاست میں نہیں کیا جا رہا ہے۔ کسانوں کی مدد کی ہماری اس پالیسی اور ہمارے اس پروگرام کی کامیابی کو دیکھتے ہوئے آج مرکزی حکومت بھی کسانوں کے لئے کچھ کرنے کا اعلان کر رہی ہے۔ ہر کسان کو ایکڑ کے حساب سے ٹاٹا کہا پانچ ہزار روپے جو دے جا رہے ہیں، میں اس کے لئے سی ایم صاحب کو اور حکومت کو مبارکباد دیتا ہوں۔ لیکن اس کے ساتھ ہی ساتھ میں یہ بھی ضرور کہوں گا کہ برسہا برس سے کسان پریشان ہیں اور موسم کی خرابی کی وجہ سے کئی کسان خودکشی کرنے پر مجبور ہوتے رہے

ہیں۔ ہماری ریاست تلنگانہ میں بھی کئی کسانوں نے مجبور ہو کر خودکشی کی۔ لیکن اس حالیہ اعلان کے بعد کسانوں کی خودکشی میں کمی آئی ہے لیکن ابھی اس کا مکمل خاتمہ نہیں ہوا ہے۔ تو شاید ہم ابھی بھی کہیں پر چوک گئے ہیں، شاید اور کچھ کرنا باقی ہے جس کے ذریعہ ہم کسانوں کی خودکشیوں کو مکمل طور پر روک سکتے ہیں۔ میں یہ بھی ضرور کہوں گا کہ کسان اس لئے خودکشی کرتا ہے کہ وہ قرض لے کر زراعت کی کوشش کرتا ہے، لیکن موسم کی خرابی کی وجہ سے، موسم کے ساتھ نہ دینے کی وجہ سے اس کی فصل تیار نہیں ہوتی یا فصل تباہ ہو جاتی یا فصل ناکام ہو جاتی ہے تو وہ اپنے قرض کو ادا کرنے میں ناکام ہو جاتا ہے اور خودکشی کرنے پر مجبور ہوتا ہے۔ آج ریاستی حکومت کی جانب سے آبپاشی کے مختلف پراجیکٹس کے تعمیری کام جو شروع کئے گئے ہیں، اس کے لئے بھی میں سی ایم صاحب کو مبارکباد دیتا ہوں، بالخصوص آپ نے کالیشورم پراجیکٹ کا جو افتتاح کیا ہے، میں سمجھتا ہوں کہ یہ سارے ہندوستان میں ایک بہت بڑا پراجیکٹ ہے۔ اس پراجیکٹ کے بھی آپ افتتاح ضرور کریں۔ جب ایک بڑا پراجیکٹ شروع کیا جاتا ہے تو اسکو کئی چیلنجوں کا سامنا درپیش ہوتا ہے۔ اگر کوئی لفٹ آبپاشی پراجیکٹ ہو تو بجلی کی بھی بڑی مقدار میں ضرورت ہوتی ہے۔ اس کے لئے بھی حکومت کوشش کر رہی ہے۔ کسانوں کو پانی پہنچانے کا حکومت کا ارادہ ہے، اس کے لئے بھی میں حکومت کو مبارکباد دیتا ہوں اور امید کرتا ہوں کہ آنے والے ان ساڑھے چار برس میں ہم زیادہ سے زیادہ آبپاشی پراجیکٹس کو مکمل کریں گے اور زیادہ سے زیادہ پانی کسانوں تک پہنچائیں گے۔ وہ بنجر زمین جہاں پر زراعت نہیں ہوتی تھی، اس بنجر زمین پر ہم کاشت کر سکیں گے اور وہاں اناج اگا سکیں گے اور کسانوں میں خوشحالی پیدا کر سکیں گے۔ مجھے امید اور توقع ہے کہ ہم ان سارے پراجیکٹس کو مکمل کریں گے۔ میں یہ بھی کہوں گا کہ اس بل میں چیرمین کو تبدیل کرنے کے بارے میں کہا گیا ہے۔ میں کہوں گا کہ اگر اس کو باقی رکھا جائے گا تو بہت اچھا ہوگا اور ایک قابل اور پڑھے لکھے ریٹائرڈ جج کی ہمیں مدد حاصل ہوگی۔ میں امید کرتا ہوں کہ ہم نے جتنے مسائل اٹھائے ہیں، ان پر حکومت ضرور غور کرے گی اور اس میں چیرمین کو ہٹانے کے بارے میں جو کہا گیا ہے، اس کو دوبارہ بحال کرے گی۔ اگر ریٹائرڈ جج نہیں تو کم از کم میں کہوں گا کہ ایک ایسے قابل آدمی کو اس کی ذمہ داری دی جائے جو زراعت اور کسانوں کے مسائل کے تعلق سے واقفیت رکھتا ہو۔ اس کو اگر وہاں پر رکھیں گے تو شاید میں سمجھتا ہوں کہ کسانوں کی کافی مدد ہوگی۔ میں نے جو باتیں آپ کے سامنے رکھی ہیں، امید کرتا ہوں کہ حکومت ان پر غور کرے گی اور ان پر عمل آوری کرے گی۔ میں اپنی پارٹی کی جانب سے اس بل کی تائید کرتا ہوں۔

12.10 మ. శ్రీ మల్లు భట్టి విక్రమార్క- అధ్యక్షా, చిన్న వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులు మరియు గ్రామీణ వృత్తిదారుల కొరకు తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని అమెండ్‌మెంట్స్ చేస్తూ తీసుకొచ్చిన ఈ బిల్లుకు సంబంధించి మాకు కొన్ని సందేహాలు ఉన్నందున ఒక రిటైర్డ్ హైకోర్టు జడ్జీతో కమిషన్‌ను ఏర్పాటుచేసినట్లైతే గ్రామీణ ప్రాంతాలలోని చిన్న రైతులు లేదంటే కార్మికులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల ద్వారా పడుతున్న బాధల నుంచి బయటపడటం కోసం నిష్పక్షపాతంగా వారు చర్యలు తీసుకుంటారనే భావనతోనే రిటైర్డ్ హైకోర్టు జడ్జీని నియమిస్తే బాగుంటుందని మేం మా పార్టీ తరఫున నిర్ణయించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ బిల్లును ప్రవేశపెట్టేటప్పుడు కమిషన్ ఛైర్మన్‌గా హైకోర్టు రిటైర్డ్ జడ్జీకి బదులు ఎవరైనా వ్యవసాయపరంగా గానీ, ఆర్థికపరంగా గానీ నిష్ణాతులైన వ్యక్తులను నియమించడానికి సవరణ చేస్తూ తీసుకొచ్చిన బిల్లుగా వారు చెప్పినట్లు నాకు అర్థమైంది. ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా ఛైర్మన్‌ను నియమిస్తే సదరు వ్యక్తి అంత పటిష్టంగా పనిచేయలేకపోవచ్చనే ఆలోచనతోనే రిటైర్డ్ హైకోర్టు జడ్జీని ఛైర్మన్‌గా నియమిస్తే బాగుంటుందని నిర్ణయించడం జరిగింది. ఇప్పటికి కూడా మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నదేమిటంటే రిటైర్డ్ హైకోర్టు జడ్జీ కమిషన్ ఛైర్మన్‌గా ఉంటేనే బాగుంటుందని మేం ప్రగాఢంగా నమ్ముతున్నాం. దీనికి సంబంధించి కేరళ రాష్ట్రంలో కూడా కమిషన్ ఛైర్మన్‌గా రిటైర్డ్ హైకోర్టు జడ్జీని నియమించినందున సదరు జడ్జీ గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి అక్కడి రైతులతో, బ్యాంకర్లతో, మనీ లెండర్లతో మాట్లాడి వారిపై తీసుకోవాల్సిన చర్యలన్నింటిని తీసుకుంటున్నారు. మన రాష్ట్రంలో చాలా సంవత్సరాల నుంచి మనం చూస్తున్న పరిస్థితి ఏమిటంటే రైతులు బ్యాంకర్ల నుంచి కాకుండా మనీ లెండర్ల నుంచి పెద్దఎత్తున రుణాలు తీసుకొని అధిక వడ్డీలు చెల్లించలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయం మనందరికీ తెలుసు. కాబట్టి సదరు కమిషన్‌కు రిటైర్డ్ హైకోర్టు జడ్జీని ఛైర్మన్‌గా నియమిస్తే బాగుంటుందని భావిస్తూ, ఈ సభలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ సిఎల్‌పి లీడర్‌గా మా ప్రయత్నంగా మేం చేయడం కోసం చేస్తున్నాము. సభాపతిగా మీరు గానీ, సభా నాయకులు గానీ మేం చేప్పే అంశాలను ఏ మాత్రం పరిగణనలోనికి తీసుకోకుండా పూర్తిగా మమ్మల్ని బుల్డోజ్ చేస్తూ మాకు మైక్ ఇవ్వకుండా మీరు చేస్తున్నటువంటి ప్రయత్నాన్ని మేము హర్షించలేకపోతున్నాము. ఎందుకంటే మ్యాటర్ సబ్‌జుడిస్ అని సభా నాయకులు చెప్పారు, మ్యాటర్ సబ్‌జుడిస్‌గా ఉన్నప్పటికి కూడా మీరు విలీనం మీద నిర్ణయం తీసుకున్నారు. అది కూడా కరెక్ట్ కాదనే విషయాన్ని మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకరావాలనే ప్రయత్నం చేస్తున్నాను. ఎవరు ఏ పార్టీలో చేరినా అది తప్పు.....

(ఈ దశలో మైక్ కట్ అయింది)

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు రాజాసింగ్ గారూ మాట్లాడండి.

శ్రీ టి. రాజాసింగ్:- అధ్యక్షా, అన్నదాత సుఖీభవ. మన రైతులకు సంబంధించి మంచి బిల్లును ప్రవేశపెట్టినందుకు భారతీయ జనతా పార్టీ తరఫున మేం కూడా మద్దతు తెలియజేస్తున్నాము. ఎందుకంటే రైతులు సుభిక్షంగా ఉంటేనే మనం బాగుంటాము.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- రాజాసింగ్ గారూ, మీరు ఒక్కనిమిషం కూర్చోండి. భట్టి గారూ మీరు సబ్జెక్టు డీవియేట్ కాకుండా మాట్లాడండి. Kindly speak on the subject. Don't deviate.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, వారు లేవనెత్తిన అంశానికి సంబంధించి మాత్రమే నేను చెబుతున్నాను తప్ప నేను ఎక్కడా డీవియేట్ కాలేదు.

MR.SPEAKER:- I am allowing you to speak only on the subject.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మీరు ఈ విధంగా మాట్లాడితే మేం గుడ్డిగా ఇక్కడ కూర్చోవడం తప్ప చేసేదేమీ లేదు. You have to come to our rescue. మీరే కాకుండా సభా నాయకులు కూడా మా రెస్క్యూకి రావాలి.

(ఈ దశలో మైక్ కట్ అయింది)

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు రాజాసింగ్ గారూ మాట్లాడండి.

శ్రీ టి. రాజాసింగ్:- అధ్యక్షా, రైతు బాగుంటేనే మనం బాగుంటాము. కాబట్టి వాళ్ల ఆరోగ్యానికి సంబంధించి కూడా ముఖ్యమంత్రి గారు ఆలోచన చేయాలని కోరుతున్నాను. రైతుల గురించి మన గౌరవ ప్రధానమంత్రి గారు "ఆయుష్మాన్ భారత్" పేరుతో ఒక మంచి పథకాన్ని ప్రవేశపెట్టారు. కానీ మన తెలంగాణ రాష్ట్రంలో నదరు స్కీమును అమలు చేయడం లేదు. కాబట్టి "ఆయుష్మాన్ భారత్" స్కీమును కూడా మన రాష్ట్రంలో అమలు చేస్తే రైతులు, పేద ప్రజలు బాగుంటారని మీద్వారా ముఖ్యమంత్రి గారికి రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, మిత్రులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు కాళేశ్వరం ప్రాజెక్టు ఇనాగ్యురేషన్‌కు సంబంధించి అభినందనలు తెలియజేసినందుకు ముందుగా వారికి మా ధన్యవాదాలు. వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి కొన్ని సూచనలు కూడా చేశారు. తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ చైర్మన్‌గా రిటైర్డ్ జడ్జీగారిని నియమిస్తేనే బాగుంటుందని అన్నారు. మేము కూడా అలాగే అనుకున్నాము. మాకు కూడా న్యాయ వ్యవస్థ పట్ల, మాజీ జడ్జీల పట్ల అపారమైన గౌరవం ఉన్నది. ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాలలలో ఫీజుల నియంత్రణకు సంబంధించిన కమిటీకి కూడా రిటైర్డ్ జడ్జీని చైర్మన్‌గా నియమించాం. కానీ ఈ పర్టిక్యులర్ విషయానికి సంబంధించి మన రాష్ట్రంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి రైతు భద్రత కోసం ఎవరూ చేయనటువంటి ఆలోచన చేసి మనం సాలీనా 12వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ...

آپ صاحب! ایک ایکڑ کے لئے دو فصلوں میں ہم پانچ ہزار روپے نہیں بلکہ دس ہزار روپے دے رہے ہیں۔ ایک فصل کے لئے ہم پانچ ہزار روپے دے رہے ہیں۔ یہ ہندوستان میں کہیں بھی نہیں ہے۔ تو اس لحاظ سے یہ بہت بھاری بجٹ ہے۔

ఇవే కాకుండా రైతుల గురించి బయట కొంతమంది అవగాహన లేనివారు అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారు. ఎందుకంటే రాష్ట్రాలు, దేశాలు వాటియొక్క భౌగోళిక పరిస్థితులను, వాటి చుట్టూ అలుముకున్న ఇతర పరిస్థితులను బట్టి వాళ్ల ప్రాధాన్యతా క్రమాన్ని వారి సామాజిక అవసరాల దృష్ట్యా నిర్ణయం చేసుకుంటారు. ఎవరో కొంత మంది మాట్లాడుతూ రైతులకు ఇంత డబ్బు ఖర్చు చేస్తారా, కరెంట్ బిల్లు ఇంత కడతారా, ఇంత కరెంట్ సరఫరా చేయడం అవసరమా అని మాట్లాడుతున్నారు. నేను ఈ అంశానికి సంబంధించి మళ్లీ ఒకసారి చెబుతున్నాను. ఎవరు ఏమనుకున్నా నాకు బాధ లేదు. మాకు ప్రత్యేకంగా

బాసులెవరూ లేరు, తెలంగాణ ప్రజలే మాకు బాసులు. వారి ప్రయోజనమే మా ప్రధాన కర్తవ్యం. ఎవరైనా సరే మంచి సలహాలు ఇస్తే మేం వినయపూర్వకంగా స్వీకరిస్తాం. కొంతమంది అదే పనిగా పెట్టుకొని మేం చేస్తున్నది తప్పని ప్రచారం చేస్తున్నారు. మన భౌగోళిక పరిస్థితి అందరికీ తెలుసు. మనకు కేవలం కృష్ణా, గోదావరి నదులే ప్రధాన ఆధారం. ఇప్పుడు కృష్ణా నది కూడా ప్రమాదంలో పడుతున్నది. కర్ణాటక ప్రభుత్వం మరో వంద టిఎంసిలకు పర్మిషన్ ఇచ్చింది. అది వస్తే ఏమవుతుందనేది అయోమయ పరిస్థితి. ఇక మిగిలింది గోదావరి నది. ఈ గోదావరి నదికి సంబంధించి కూడా మధుసూధనాచారి గారు సభాపతిగా, మీరు వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు ఇదే సభలో పూర్తి వివరణ ఇవ్వడం ప్రపంచమంతా లైవ్ టెలికాస్ట్ ద్వారా చూసింది. మనకున్నది ఒకటే ఒక గోదావరి నది, ఆ గోదావరి కూడా ఎగువ గోదావరి కాదు, ప్రాణహిత కలిసిన తరువాత ఉన్న గోదావరే మనకు దిక్కు. అక్కడ డెడ్ లెవల్ కేవలం 90 మీటర్లు. వీటితోనే మనం సాగునీటికైనా, త్రాగునీటికైనా, పరిశ్రమలకైనా, ఇతర గృహావసరాల కోసమైనా వాడుకోవాల్సి ఉంటుంది. నీళ్లు లేకపోతే జీవితం లేదు. కాబట్టి నీటిని అందుబాటులోకి తేవాలి. దీనికి ఎంత ఖర్చు అవుతుంది, ఎంత అప్పు అవుతుంది అనేది అర్థం, పర్థం లేని మాటలు. ఉదాహరణకు గల్ఫ్ కంట్రీస్‌లో నీటి సౌకర్యం లేక సముద్రం నీటిని డీ-శాలినేట్ చేసుకొని ఉపయోగించుకుంటారు. ఇది చాలా ఖర్చుతో కూడుకున్నటువంటిది. చెన్నైలో త్రాగునీటి కోసం ఎన్ని బాధలు పడుతున్నారనేది మనం టి.వి మాధ్యమాల ద్వారా చూస్తున్నాము. వాళ్లు డీ-శాలినేషన్ ప్రాజెక్టు పెడితే ఏ కాంట్రాక్టరు కూడా వర్కవుట్ కాదనే ఆలోచనతో ముందుకు రావడం లేదు. కానీ గల్ఫ్ దేశాలలో మాత్రం వారికి మరొక గత్యంతరం లేనందున డీ-శాలినేషన్ ప్రాసెస్ అధిక ఖర్చుతో కూడుకున్నదైనప్పటికీ మొత్తం దేశానికి నీటిని సరఫరా చేస్తుంటారు. వివిధ దేశాలలోని ప్రజల అవసరాల దృష్ట్యా ప్రభుత్వాలు వారి ప్రాధాన్యతలను మార్చుకుంటాయి.

తెలంగాణ రాష్ట్రానికి కేవలం లిఫ్ట్ ఇరిగేషన్ తప్ప మరొక మార్గం లేదు. గ్రావిటీ ఉన్నది గానీ చాలా తక్కువ ఉన్నది. సభాపతి గారికి నిజాం సాగర్ గురించి బాగా తెలుసు. నిజాం సాగర్ ఒకప్పుడు నీటితో నిండుగా ఉండేది కానీ ఇప్పుడు ఎండిపోయినందున కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా దానిని నింపే ప్రయత్నం చేస్తున్నాము. ఎస్సారెస్పీలో కూడా చుక్క నీరు లేదు. సభ్యులు జోగు రామన్న గారు ఆదిలాబాద్ టౌన్‌లో త్రాగునీరు రావడం లేదని నిన్న నా దగ్గర పంచాయతీ పెట్టారు. అంటే ఎస్సారెస్పీలో కూడా మంచినీటి నిల్వలు లేకుండా పోతున్నాయి. సింగూరు ప్రాజెక్టులో కూడా ఇదే పరిస్థితి వస్తున్నందున అవసరాన్ని గుర్తించే మేం దానిని తెస్తున్నాము. అక్బరుద్దీన్ ఓవైసీ గారికి నా మనవి ఏమిటంటే...

برتی کامل اگر دس ہزار روپے بھی ادا کرنا ہو تو یہ ہمارے لئے کوئی بڑی بات نہیں ہے۔ ہمارے کسانوں کے لئے ان کی زندگی کے لئے اگر برتی کامل دس ہزار روپے نہیں بلکہ بارہ ہزار روپے بھی ہو تو ہم ادا کرنے کے لئے تیار ہیں۔ ہم کو اس کے لئے تیار رہنا چاہئے۔ یہ ہماری ترجیح ہونی چاہئے۔ اس لئے کہ ذرہ کشیوں سے، تکلیفوں اور پریشانیوں سے ہمارے کسان طبقہ کو بچانا ہمارا فرض بنتا ہے۔ وہ محنت کر کے ہم کو کھانا دیتے ہیں، ان کو بچانا ہماری ذمہ داری ہے۔

12.20 م. అధ్యక్షా, నేను కోరుతున్నది ఒకటే రైతు రుణ విమోచన చట్టం కాదు, అసలు రైతులు రుణాలు చేసే పరిస్థితే ఉండకూడదు. రైతుబంధు పథకం ద్వారా కొంత రుణం తీరుస్తున్నాము. రైతులకు ఆపద వచ్చి వారు చని పోయినప్పుడు వారి కుటుంబ సభ్యులకు రైతు బీమా పథకం కొండంత అండగా ఉంటుంది. అదే విధంగా రైతులు అప్పులు తీర్చివేసి, నాలుగైదు లక్షలు వారి దగ్గర స్వయంగా నిలువ ఉంటే గనుక ఆ ఇబ్బంది లేకుండా పోతుంది. కాబట్టి, అప్పటివరకు రైతాంగాన్ని ఆదుకోవడంలో ఎవరు ఏమి విమర్శలు చేసినా, ఏమి చేసినా వేమము పట్టించుకోదలచుకోలేదు. ఖచ్చితంగా రైతు పక్షపాతంగానే ఉంటాం. వారికి సంబంధించి ఇబ్బందులు జరుగుతున్నాయి కాబట్టి, కొత్త రెవెన్యూ చట్టం కూడా తెచ్చే ప్రయత్నం చేస్తున్నాము. అధ్యక్షా, నేను ఒక రెక్వెస్ట్ చేస్తున్నాను. వ్యవసాయ రంగ నిపుణులు ఇచ్చిన సూచనల మేరకు,

ఎందుకంటే చిన్నవాళ్లు, లోతుపాట్లు, కష్టనష్టాలు తెలిసినవారు ఉంటే బాగుంటుందని జడ్జి గారిని గౌరవిస్తూనే, వారిచ్చిన సూచన మేరకే ఇది తేవడం జరిగింది. ఇది పూర్తిగా రైతుల శ్రేయస్సు కోరి తీసుకురావడం జరిగింది. ఎలాంటి భేషజాలు లేకుండా ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా సభ్యులను కోరుతున్నాను.

MR. SPEAKER:- The question is:

"That the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) (Amendment) Bill, 2019 be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER:- Now, I shall now put the Clauses to vote.

There are no Amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. .

The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. CHANDRASHEKAR RAO :- Sir, I beg to move:

"That the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) (Amendment) Bill, 2019 be passed."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) (Amendment) Bill, 2019 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

THE TELANGANA PANCHAYAT RAJ (SECOND AMENDMENT) BILL, 2019.

MR. SPEAKER:- I request the Minister for Panchayat Raj & Rural Development and RWS to introduce the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2019.

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT AND RWS):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2019.

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2019.

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER:- I request the Minister for Panchayat Raj & Rural Development and RWS to move the motion for taking into consideration the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2019.

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT AND RWS):- Sir, I beg to move:

"That the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) (Amendment) Bill, 2019 be taken into consideration.

MR. SPEAKER:- Motion moved. I request the Minister for Panchayat Raj & Rural Development and RWS to explain the aims, objects and salient features of the Bill.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి):- అధ్యక్షా, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం (రెండవ సవరణ) బిల్లు 2019 రెండవ ఆర్డినెన్స్ బదులుగా పంచాయతీరాజ్ చట్టంలో సెక్షన్ 147లో సబ్ సెక్షన్ (11) మరియు సెక్షన్ 176లో సబ్ సెక్షన్ (9)కు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 యాక్ట్ నెంబర్ 5, 2018 చట్ట సవరణ ప్రవేశపెట్టుటకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించారు. తరువాత ఎన్నికల కౌంటింగ్ తేది, కొత్త పాలకవర్గం మొదటి సమావేశం తేదీ 40 రోజుల సమయం ఉండటం వలన కొత్త పాలకవర్గం మొదటి సమావేశాన్ని ముందస్తుగా జరపడం వీలు కాదు కాబట్టి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషనర్, సెక్షన్ 147లో

సబ్ సెక్షన్ (11) మరియు సెక్షన్ 176లో సబ్ సెక్షన్ (9) లకు సవరణలు సూచించడమైనది. అందుకు అనుగుణంగా 147 సెక్షన్, సబ్ సెక్షన్ (11) తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018లో మండల ప్రజాపరిషత్ మొదటి సమావేశం బదులుగా ప్రత్యేక సమావేశం సభ్యులతో సెక్షన్ 143లో సబ్ సెక్షన్ (1)లో క్లాజ్ 1 నుండి 5 వరకు ప్రెసిడెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్ ఎన్నిక కొరకై తగిన రీతిలో ఎన్నికల నోటీస్ జారీ చేయుట మరియు ఎన్నికలు నిర్వహించుట.

బి సెక్షన్ 177 సబ్ సెక్షన్ (9), తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018లో సవరణగా జిల్లా ప్రజా పరిషత్ మొదటి సమావేశం బదులుగా ప్రత్యేక సమావేశం సభ్యులకు 172వ సెక్షన్ సబ్ సెక్షన్‌లో క్లాజ్–1 నుండి 5 వరకు ఛైర్మన్ మరియు వైస్ ఛైర్మన్ ఎన్నికల కొరకు తగిన రీతిలో ఎన్నికల నోటీసు జారీ చేయుటకు మరియు ఎన్నికలు నిర్వహించడం జరిగింది.

ప్రతిపక్ష పార్టీలకు, రాజకీయ నాయకులకు, ప్రజలకు 40 రోజులు ఇబ్బంది ఉండకూడదని, తొందరగా కావాలని ప్రజల కోరికపై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా, ప్రభుత్వం గవర్నర్ గారికి పంపించి ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగింది. దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ప్రభుత్వం తీసుకొచ్చిన పంచాయతీరాజ్ బిల్లు గానీ, మున్సిపల్ చట్టానికి సంబంధించిన బిల్లులన్నీ ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం కోసం సవరణలు తీసుకువస్తున్నారు. వాటన్నింటిని కాపాడుతారనే ఉద్దేశంతో మేము కూడా మద్దతు ఇస్తున్నాము. కానీ, మీరు గానీ, సభా నాయకులు గానీ మేము మాట్లాడే ప్రక్రియకు ఎటువంటి అవకాశం కల్పించే పరిస్థితులు కనిపించడం లేదు. పూర్తిగా అప్రజాస్వామ్యంగా ఉన్నాయి. ఇక మా అంశానికి సంబంధించిన విషయంపై చర్చకు అనుమతించనందున సభ నుంచి మేము వాకౌట్ చేస్తున్నాము.

(ఈ దశలో గౌరవ కాంగ్రెస్ శాసనసభ్యులు సభనుండి వాకౌట్ చేయడం జరిగింది)

శ్రీ టి. రాజాసింగ్ :- అధ్యక్షా, తెలంగాణ పంచాయతీరాజ్ బిల్లుకి భారతీయ జనతా పార్టీ మద్దతునిస్తుంది.

MR. SPEAKER:- The question is:

"That the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2019 be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER:- I shall now put the Clauses to vote.

There are no Amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. .

The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister to move the motion for passing of the Bill.

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT AND RWS):- Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2019 be passed."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2019 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR. SPEAKER:- Now, the House is adjourned to meet tomorrow at 10.00 AM.

(The House then adjourned at 12.29 PM to meet again at 10.00 AM on Friday, the 19th July, 2019)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."